క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న కంచర్ల రామకృష్ణా రెడ్డి

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో ముక్కెర్ల మల్లేష్, కొంపెల్లి నర్సింహ, కొంపెల్లి వినోద, కొంపెల్లి సాయి, తొంట పూలమ్మ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, యాదగిరి, సోమయ్య, సత్తయ్య, ప్రవీణ్, స్వామి, మత్స్యగిరి, రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

నేటినుంచి ఉచిత యోగా శిక్షణ

యాదగిరిగుట్ట: పట్టణంలోని మున్నూరుకాపు సత్రంలో ఆదివారం నుంచి పతంజలి యోగా సమితి, భారత స్వాభిమాన్ ట్రస్టు యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పతంజలి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు గోనె శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

తుర్కపల్లి: సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గిరిజన నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి తండాలో సేవాలాల్, భవానీమాత దేవాలయాల నిర్మాణానికి భూములు కేటాయించాలన్నారు. సంత్ సేవాలాల్ జయంతి నిర్వహణకు ప్రతి జిల్లాకు రూ.కోటి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాబునాయక్, బిచ్చునాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్ పాల్గొన్నారు.


ధర్నాను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : అప్రకటిత విద్యుత్ కోతలను నిరసనగా కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటలు కరెంట్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం 8 గంటలు కూడా సరఫరా చేస్తలేదని విమర్శించారు. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా నిర్వహిస్తున్న ధర్నాకు జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శివాలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో గల శివాలయ అభివృద్ధికి స్థానిక టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ జంగం శంకరయ్య, వైస్ చైర్మన్ అశ్విన్, ఉపసర్పంచ్ నరేష్, నాయకులు సిరికొండ జహంగీర్, ఎండీ. హైమద్, కందుల శ్రీను, మల్లయ్య, రవిశంకర్ గౌడ్, నవీన్, పోషయ్య, ఉప్పలయ్య, బాలరాజు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

తుర్కపల్లి: పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొండ్రు ముత్యాలును డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి శనివారం సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింహులు, వెంకటేశం, మాధవి, చంద్రమౌళి, రవిందర్‌నాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల వైద్యాధికారి భరత్‌కుమార్‌కు..

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ (ఎన్‌క్యూఏఎస్)కు ఎంపికకు కృషిచేసిన మండల వైద్యాధికారి భరత్‌కుమార్‌ను శనివారం తొలి, మలి ఉద్యమకారుడు, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా కార్యదర్శి పుల్లంగారి సిద్దయ్య ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మేడిశెట్టి సురేందర్ పాల్గొన్నారు.

లగ్న పత్రిక ఆవిష్కరణ

చౌటుప్పల్ : మార్చి 15నుంచి 17వరకు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ లగ్న పత్రికను శనివారం స్థానిక శ్రీబాలాజీరామకృష్ణ దేవాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సుర్కంటి మహేందర్‌రెడ్డి, సంజయ్‌బాబు, కనకారెడ్డి, మాణిక్యం, నర్సింహ, లింగస్వామి, రమేష్ పాల్గొన్నారు.

బీబీనగర్‌లో కేన్సర్ ఆస్పత్రి

బీబీనగర్: బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మాణంతో ప్రజలకు ఇప్పటికే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. దీనికితోడుగా సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి సమీపంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో కేన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి జనవరి 16న సత్యసాయి ట్రస్ట్ స్వామిజీ చేతుల మీదుగా భూమిపూజను నిర్వహించారు. ప్రసుత్తం స్థలాన్ని చదును చేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

5ఎకరాల్లో నిర్మాణం..

జిల్లాలో అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న బీబీనగర్‌లో కేన్సర్ ఆస్పత్రిని నిర్మించేందుకు సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. ఆస్పత్రి ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరతూ స్థానిక ఎంపీపీ సుధాకర్ గౌడ్ సహకారంతో ట్రస్ట్ ప్రతినిధులు ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన మంత్రి ఆస్పత్రి నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. బీబీనగర్ పరిధిలో గల ఇస్రాయిపల్లి కుంట వద్ద సర్వే నెంబర్ 517లోని 5ఎకరాల అసైన్డ్ భూమిని ఆసుపత్రికి నిర్మాణానికి కేటాయించారు. గత నెల 16న ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఆస్పత్రి నిర్మాణానిక భూమిపూజ చేశారు. ప్రసుత్తం స్థలాన్ని చదును చేస్తున్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఆస్పత్రిని త్వరితగతి పూర్తి చేసి క్యాన్సర్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని ట్రస్టు ప్రతినిధులు తెలుపుతున్నారు.



ఇస్రాయిపల్లి కుంట వద్ద కేన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి చదును చేసిన స్థలం

ట్రస్ట్ సేవలు అభినందనీయం



మండల కేంద్రంలోని కేన్సర్ ఆస్పత్రి నిర్మించేందుకు సత్యసాయి ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయం. ఇప్పుడు కేన్సర్ బారిన పడిన వారికి వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి నిర్మాణానికి స్థలం కేటాంపు కోసం మంత్రి హరీశ్‌రావును కలిశాం. ఆయన స్పందించి స్థానిక అధికారులతో సర్వే చేయించి మండల కేంద్ర పరిధిలోని ఇస్రాయిపల్లి కుంటలో 517సర్వే నంబర్‌లో గల ఐద ఎకరాల అసైన్డ్ భూమిని కేన్సర్ ఆస్పత్రికి కేటాయించారు.

– సుధాకర్‌గౌడ్, ఎంపీపీ, బీబీనగర్

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని రాస్తారోకో

భువనగిరి : మండలంలోని సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సింగన్నగూడెం చౌరస్తా వద్ద వరంగల్ –హైదరాబాద్ ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం గూడూరు టోల్ ప్లాజా వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ మాట్లాడుతూ సింగన్నగూడెం చౌరస్తా వద్ద రోడ్డు దాటే క్రమంలో ప్రాణాలు పోతున్నాయన్నారు. నేషనల్ హైవే అధికారులకు గతంలో ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు షకీల్, కరకాల రమేష్, సాయి నివాస్, అమెర్, రాకేష్, అనిల్, రేవంత్, వసీం తదితరులు పాల్గొన్నారు.



సింగన్నగూడెం చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

మోత్కూరు : ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మండలంలోని రాగిబావి సీపీఎం గ్రామ శాఖ సమావేశాన్ని శనివారం ఎన్నం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో రైతాంగాన్ని, పేద, బడుగు, బలహీన వర్గాలకు నిధుల కేటాయింపుల్లో నిరాశే ఎదురైందన్నారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి లోపించిన చిత్తశుద్ధికి బడ్జెట్ నిదర్శనమన్నారు. నిరుద్యోగ భృతి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు పానుగుల్ల రమేష్, ఎన్నెం కమలమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్



మోటకొండూర్ : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సుదగాని హరిశంకర్ గౌడ్



చౌటుప్పల్ : మాట్లాడుతున్న అంజయ్యయాదవ్

తుర్కపల్లి: మాయ మాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాస్ పూర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొకుతున్నారని విమర్శించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, రాజుగౌడ్, జక్కుల వెంకటేశయాదవ్, ర్యాకల రమేశ్, బానోత్ నరేందర్‌నాయక్, గోనే క్రిష్ణ, లచ్చయ్య, శత్రునాయక్, శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: కేసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస – బీజేపీ భరోసా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిరిగే శ్రీనివాస్, పీసరి తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, పన్నాల చంద్రశేఖర్, తండ కృష్ణ, గాజుల బాలరాజు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దోనూరి వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు అంజయ్య, సూరపల్లి శివాజీ, దూడల భిక్షం, దేవందర్, రఘు, భాస్కర్ నర్సింహ, గిరి, యాదయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ ప్రభారి మరిపల్లి అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కార్నర్ మీటింగ్ ప్రణాళికలను రూపొందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి భవనం మధుసూదన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, భిక్షమాచారి, చిరంజీవి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు శివశంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం

చౌటుప్పల్ : లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ఎస్.చందన అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 1977 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్షిదారుల సమయం, డబ్బును వృధా చేయకూడదన్న లక్ష్యంతో సుప్రీం కోర్టు లోక్‌అదాలత్‌ను తీసుకొచ్చిందన్నారు. ఏడేళ్ల లోపు శిక్ష విధించే కేసులన్నీ లోక్ అదాలత్‌లో పరిష్కారమవుతాయని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమన్న విషయాన్ని కక్షిదారులు గుర్తుంచుకోవాలన్నారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కాట్రగడ్డ దశరథ రామయ్య సందర్శించారు. జిల్లాలోనే అత్యధికంగా 1977 కేసులను పరిష్కరించి ప్రథమ స్థానం పొందడం పట్ల న్యాయమూర్తి చందనతో పాటు బార్‌అసోసియేషన్ సభ్యులను, పోలీసులను అభినందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలమోని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బాల్యం వెంకటాచలపతి, సూపరిండెంట్ అశోక్‌కుమార్, ఎస్సై ప్రభాకర్, న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్, తాడూరి పరమేష్, రవీందర్, రమేష్, శేఖర్, శ్రీకాంత్, భిక్షపతి, స్వాతి, మోహన్, తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

రామన్నపేట : ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రామన్నపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రదీప్ అన్నారు. శనివారం రామన్నపేట జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణలో జరిగిన మెగా లోక్‌అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చట్టాలపై అవగాహన పెరిగితే సమాజంలో నేరాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల హన్మంత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, అదాలత్ మెంబర్స్ యాదాసు యాదయ్య, నోముల స్వామి, పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, బి.దినేష్, దంతూరి సత్తయ్య, పీపీ ఖాజా, కోర్టు సూపరిండెంట్ ఎస్.భవాని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

ఆలేరురూరల్ : లోక్ అదాలత్‌లో సత్వర నాయ్యం లభిస్తుందని ఆలేరు సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఇరువర్గాలకు రాజీ మార్గం కుదిర్చి కేసును పరిష్కారించాలన్నా ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడున్నామన్నారు. లోక అదాలత్‌కు కక్షిదారుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వెంకటశ్రీను, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్, కార్యదర్శి మెగులయ్య న్యాయవాదులు లక్ష్మయ్య, డేవిడ్, యాదయ్య, స్వామి, దినేష్, శ్రవణ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సూర సుమలత



రామన్నపేట : మాట్లాడుతున్న జడ్జి ప్రదీప్



చౌటుప్పల్ : లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ఎస్. చందన

నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగన్న

చౌటుప్పల్ : నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యరగాని నాగన్న అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 24, 25 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న ఐఎన్‌టీయూసీ జాతీయ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. ప్లీనరీకి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు బోయ రామచంద్రం, సామకూర రాజయ్య, లగ్గోని వెంకటేశం, ఎస్‌కె.బడేసాబ్, వరగంటి రాజేందర్, గట్టు వెంకటేశం, కడెం లింగస్వామి, పల్సం సత్యం, ఎండీ.ఖయ్యూం, ఎండీ.వసీమ్, పాలకూర్ల జాని, రాజు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం: మండలం కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గిరిజన గురుకుల విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఆధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేకాధికారి శివరంజని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి



కరపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాల్ రాజు అన్నారు. శనివారం మండలంలోని మొగిలిపాకలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో అనేక మంది దళితులలో నిరుపేదలు ఉన్నారన్నారు. వారికి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అందరికీ దళితబంధు వర్తింపజేయాలన్నారు. గ్రామాల్లో నె లకొన్న సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, మొగిలిపాక గోపాల్, ఈర్లపల్లి ముత్యాలు, గుండెపురి నర్సింహ, జక్క రాఘవరెడ్డి, మొగిలిపాక జంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోలాట కళాకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

చౌటుప్పల్ : కోలాట కళారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుకార్డులు ఇవ్వాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధానకార్యదర్శి చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజానాట్యమండలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కళాకారులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలానికి ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డొప్ప మంజుల, పల్లె లక్ష్మమ్మ, దుర్గమ్మ, బక్క గాదేశ్వరి, బోయ పెంటమ్మ, చెక్క ఈశ్వరమ్మ, బక్క జయమ్మ, జంగమ్మ, జయలక్ష్మీ, అనిల్, లక్ష్మీ, జయమ్మ, పారిజాత, లావణ్య, సునిత, యాదమ్మ, శంకరమ్మ, పద్మ, అండాలు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న వెంకటేష్

అసత్య ఆరోపణలు మానుకోవాలి

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ యాదాద్రి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పూటకో మాట మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో గౌటి సదానందం, బూడిద స్వామి, మోత్కుపల్లి బిక్షపతి, భాస్కర్, పులిగిల్ల గిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై అవగాహన

భువనగిరి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఆరోగ్య సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాడెంట్ డాక్టర్ రఘువెంకట సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ ఎం సుజాత, ఉపాధ్యాయులు బిక్షమయ్య, మల్లేష్, మధుసూదన్, మంజుల, జాన్, సుజాత, తిర్మల్, రామసుధ, కౌసర్, నీలిమా, అజ్మత్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌రెడ్డి

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన ఎండీ.జహంగీర్ కుటుంబాన్ని శనివారం 1988–89 బ్యాచ్ విద్యార్థులు పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.33,330ల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో స్నేహితులు బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేష్, ఎడ్ల శ్రీను, బయ్యని రాజు, మహ్మద్ అలీ, అవిశెట్టి సుధాకర్, అక్కెనపల్లి రాంబాబు, ముత్తినేని రాజేష్, బిరుదు శ్రీనివాస్, సోమ నరేందర్, బిల్‌కిస్‌భేగం, ఉమాకుమారి, జయశ్రీ, సుమలత, గీతారాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన వేముల శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, లావణ్య, రంగ స్వామి, గట్టు దశరథ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కబడ్డీ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మహేంద్రనాథ్

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో 2016–17 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను శనివారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కంచర్ల చలపతి రెడ్డి, మధు, లింగయ్య కిష్టయ్య నరేందర్ నవీన్, నాగరాజు ప్రశాంత్ అనిల్, జాని పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష శనివారం కొనసాగింది. దీక్షకు ఎంపీటీసీ సామ రాం రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య,సంతోష్,ఆకుల వెంకన్న, బోడ సుదర్శన్,కొత్త రాం చెందర్, ఎలగందుల అంజయ్య, రాములు, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

శివాలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో గల శివాలయ అభివృద్ధికి స్థానిక టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి రూ. లక్ష విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ జంగం శంకరయ్య, వైస్ చైర్మన్ అశ్విన్, ఉపసర్పంచ్ నరేష్, నాయకులు సిరికొండ జహంగీర్, హైమద్, కందుల శ్రీను, మల్లయ్య, రవిశంకర్ గౌడ్, నవీన్, పోష య్య, ఉప్పలయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని చర్చిని తొలగించాలి

రాజాపేట : ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని రఘునాథపురం గ్రామంలో నిర్మించిన చర్చి తొలగించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో శనివారం నిరసన వ్యక్తం చేశారు. గతంలో గ్రామ పంచాయతీ, ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూరెల శ్రీను, గుజ్జ రాంచంద్రం, తేజ, నగేష్, శివ, గణేష్, కిరణ్, వెంకటేశ్, నర్సింహులు, మహేష్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో ప్రత్యేక పూజలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సిద్ధగురు రమణానంద మహర్షి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివలింగాలకు, దేవతా విగ్రహ మూర్తులకు అభిషేకం, రుద్రాభిషేకం, హోమం, యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బొందుగుల నర్సింహా రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ మదర్ డెయిరీ, ఆల్దా చైర్మన్ బొందుగుల నర్సింహా రెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, తిరుమలేష్, పుట్ట బాలరాజు, స్వామి పాల్గొన్నారు.

కంచెల మైసమ్మ బ్రహ్మోత్సవాలు

బీబీనగర్: మండలంలోని నెమురగొముల పరిధిలో మీదితండాలో గల శ్రీకంచెల మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాచనం, మంటపారాధన, దేవి హోమం, అమ్మవారి అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, చైర్మన్ హరిచందర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

భువనగిరిటౌన్ : పట్టణంలోని బీచ్‌మొహల్లాలో ఉన్న ఆక్స్‌ఫోర్డ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కచరాజు జయప్రకాశ్‌రావు, వినోద్‌కుమార్, ఎండీ అజర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కందిగడ్డ తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎస్‌టీడీఎఫ్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.